తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
18 నవంబర్ 2025
పేజీలు : 08





# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- **అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తా**
- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
- **పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో రూ.25 లక్షల నరేగా, ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలు కప్పి, మహిళలు కోలాటాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బస్సులకు మహిళలకు ఓనర్లను చేసినట్లు తెలిపారు.

### వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గోరి కొత్తపల్లి మండలం చెన్నాపూర్, రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి, గణపురం మండలంలోని ధర్మారావుపేట, బుద్దారం, గణపురం గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించే మిగతా 4లో..

# గంపోనిపల్లికి మహర్దశ

- **రోడ్డు, గంపోనిపల్లి ఇండ్లు ఇస్తాను అని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క.....**
- **హర్షం వ్యక్తం చేసిన నల్లగుంట, గంపోనిపల్లి ప్రజలు.....**
- **మంటలకు ఇల్లు దగ్ధం అయిన గంప వరలక్ష్మి కి ఆర్థిక సాయం**



**ములుగు/ వెంకటాపూర్, నవంబర్17(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామంలోనీ గంపోనిపల్లి గ్రామం లో గంప వరలక్ష్మి అనే మహిళ ఇల్లు మంటలకు దగ్ధం అయిన విషయం తెలిసిన మంత్రి సీతక్క స్వయం గా వరలక్ష్మీ కాలిన ఇళ్లు చూసి వారి పేదరికం ను చూసి ఆర్థికసాయం మరియు 50కిలోల బియ్యం తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.దీనితో పాటు గంపోనిపల్లి గ్రామం మొత్తానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తాం అని అలాగే నల్లగుంట ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గంపోనిపల్లి వరకు రోడ్డు వేస్తామని గంపోనిపల్లి ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం నల్లగుంట లో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.మొదటగా గ్రామం లోని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి వస్తాయి అని తెలిపారు.వృద్ధులకు, వితంతులకు పింఛన్లు త్వరలో మంజూరు అవుతాయని అని తెలిపారు.వివో బిడ్డింగ్ కోసం మహిళలు వినతి ఇస్తే త్వరలో మంజూరు అవుతాయని తెలిపారు.గ్రామం మీసేవ కేంద్రం గురించి అడిగితే చూపిస్తా అని సానుకూలం గా ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగింది.గ్రామం లో మొత్తం కావాల్సిన సిసి రోడ్ల 6కి.మీ వరకు ఉంటుందని తెలుపగా వెంటనే సంధించిన అధికారి తో మాట్లాడి వాటి పూర్తి చేస్తాం అని తెలిపారు.పాములపర్తి చెరువు గురించి,సోమరి కాలువ గురించి రైతులు అడుగ గా సానుకూలం గా స్పందించారు.గ్రామం లో మృతుల కుటుంబాలను పరామర్శించి మన ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,బండి శ్రీనివాసు, పెన్ రెడ్డి రాజిరెడ్డి, కాంతాల నరసింహారెడ్డి,మండల మధుకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భూక్యా శంకర్,చుక్క ప్రభాకర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 17, (జనంసాక్షి) :** వివిధ సమస్యలపై అర్జిదారులు ప్రజావాణి కార్యక్రమంలో అందిస్తున్న దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన గుందోజు రాజేందర్ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు . మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన నాగవత్ కమల తాను సమ్మర్ క్యాంప్ లో పాఠశాల తరగతులు చెప్పానని, వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని శివాజీ బాండ్ రోడ్ కాలనీ వాసులు దరఖాస్తులో తమ వార్డులో త్రాగునీటి సరఫరా సమయాన్ని ఉదయం 3.45 గంటల నుండి ఉదయం 6 గంటలకు మార్చవలసిందిగా కోరారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన జంశెట్టి బొందయ్య తన ఇంటికి గృహ జ్యోతి పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కాసిపేటకు చెందిన దుర్గం చంద్రయ్య సింగరేణి సంస్థ కొరకు తీసుకున్న తన భూమికి సంబంధించి ఆలస్యమైన పరిహారంపై వడ్డీ చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన ఇశ్రత్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబర్ తన తాతల నుండి వచ్చిన భూమిని అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పాటించాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అన్ని శాఖల అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరి చేస్తూ, బయోమెట్రిక్ హాజరు పరిశీలన ఆధారంగా మాత్రమే వేతనాలు చెల్లించే విధానం అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. హాజరులో నిర్లక్ష్యం కనిపించినట్లయితే సంబంధిత శాఖాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమయ పాలన పాటిస్తూ బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మంజూరునగర్ లో మిగతా 4లో..

# భీమాదేవరపల్లి జోన్ జూనియర్ కబడ్డీ సెలక్షన్లు



**భీమాదేవరపల్లి, నవంబర్ 19 (జనం సాక్షి):**భీమాదేవరపల్లి జోన్ పరిధిలోని భీమాదేవరపల్లి, ఎల్కతుర్తి,కమలాపూర్ మండలాలకు చెందిన జూనియర్ బాల, బాలికల కబడ్డీ ఎంపిక ఈనెల 19 తేదీన(బుధవారం)రోజున మధ్యాహ్నం 3 గంటలకు కొత్తకొండ హైస్కూల్ మైదానంలో నిర్వహించనున్నట్లు జోన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు. సెలెక్షన్లకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు,పదో తరగతి మెమో తీసుకురావాలని ఆయన సూచించారు. అలాగే 18-01-2006 తర్వాత జన్మించి ఉండాలి,బాలుర బరువు 70 కిలోల లోపు, బాలికల బరువు 65 కిలోల లోపు ఉండాలని జోన్ కార్యదర్శి పచ్చునూరి సునీల్ కుమార్ తెలిపారు. సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23వ తేదీన హనుమకొండ జిల్లా పరిషత్ హైస్కూల్,వేలేరులో జరగనున్న జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్. రవీందర్,ఏ.శ్రీనివాస్, ఎం.కర్ణాకర్,ఎస్. నాగరాజు,పిటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పూజారిని తొలగించాలి



**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారిని తొలగించి ఆలయ పవిత్రతను కాపాడాలని కన్నాల మాజీ సర్పంచ్ మంద అనిత, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ గౌస్ బాయ్ సోమవారం ఎండో మెంట్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయ అర్చకుడు శ్రీరాంబట్ల వేణుగోపాల శాస్త్రి దేవాలయానికి వచ్చిన మహిళలతో అసభ్యకరంగా మాట్లాడడం, కులం పేరుతో సంభోదించడం, సంతానం లేని వారికి పూజలు చేస్తానని అసభ్యకరంగ ప్రవర్తించడం పూజారికి సర్వసాధారణం అయి ందని అన్నారు. ఇట్టి విషయాలను చాలా మంది దేవాదాయ శాఖకు పిర్యాదు చేసిన కూడా పట్టించు కోవడం లేదన్నారు. వరుసగా 2020 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగిన పూజారి వేధింపులకు చాలా మంది మహిళలు గుడికి రావడం మానేశా రన్నారు. ఇట్టి విష యాలను గమనించి దేవాదాయ శాఖ అధికారులు 3 నుంచి 4 సార్లు సస్పెండ్ కూడా చేసినా మరుసటి రోజు నుంచె మళ్లి ఆలయానికి వచ్చి మహిళల పట్ల అలాగే ప్రవర్తిస్తు న్నాడన్నారు. దేవాదాయ శాఖ ఉత్తర్వులను బేఖతరు చేస్తూ తన ఇష్ట రాజ్యంగ ప్రవర్తింస్తున్నా డన్నారు. మహా పుణ్యక్షేతమైన ఈ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయానికి వున్న కీర్తిని పోగొడుతున్న పూజారిని తక్షణమే ఆలయానికి వచ్చె మహిళలకు, భక్తులకు రక్షణ కల్పించాలన్నారు.

# ఓటు చోరీ కి వ్యతిరేకంగా నిరసన



**నెరడిగొండ నవంబర్17(జనంసాక్షి):**ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సింది పోయి బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతుందని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతరెడ్డి పేర్కొన్నారు. సోమవారంహైదరాబాద్ గాంధీభవన్ లో ఓట్ చోరికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యాన్ని కాపాడే సమయమిదని,ఓట్లు దోచుకునే బీజేపీ దానికి వత్తాసు పలికే ఎన్నికల కమిషన్ కుట్రలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ నాయకులందరు తమ స్వరం వినిపించాలని ఓట్ చోరికి వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కరింపబడతాయి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**మరిపెడ నవంబర్ 17(జనంసాక్షి)** ప్రజా పోరాటాల తోనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడల వంచి ప్రజల సమస్యలు పరిష్కరింపబడతాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఐ మరిపెడ మండల కౌన్సిల్ సమావేశం సోమవారం మండల కేంద్రంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధా నాలపై కమ్యూనిస్టులు నిర్వహించే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నప్పుడే ప్రజలకు మౌలిక వసతులు కల్పించ బడతాయని పోరాటాలు లేకుండా పాలక పార్టీలు ప్రజల సమస్యలు తీర్చవని అన్నారుసిపిఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం లో జరుగుతున్న సందర్భంగా ఈ నెల 21న బస్సు జాత కురవి, డోర్నకల్ మండలాలకు వస్తున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని కోరారు మునుపెన్నడూ లేని విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబించే కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశంలో సంపద కేవలం కొద్దిమ%శీ%ది చేతుల్లో పోగుపడడం తో అసమానతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని దీనితో ప్రజలలో కొనుగోలు శక్తి కోల్పోయి ,పేదరికంలోపలికి నెట్టివేయబడి ప్రజలలో ఆందోళన, అశాంతి, అలజడి పెరిగిపోయాయని అన్నారు అభివృద్ధి స్థానంలో మతతత్వ ,విచ్ఛిన్నకర, ఫాసిస్ట్ పాలన సాగించే బిజెపి విధానాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ ,తురక రమేష్, బానోత్ సోమన్న తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ కాస్ట్‌లో పరిహారం

# కాజేసేందుకు కుట్ర

- ఏళ్లుగా సాగులో ఉన్న వారికి అన్యాయం
- సమగ్ర విచారణ చేసి పరిహారం ఇవ్వాలి, అప్పటి వరకు పరిహారం విడుదల చేయవద్దు
- కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు



**కాసిపేట, నవంబర్ 17 : (జనంసాక్షి)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దుబ్బగూడెంలో గల కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ లో పరిహారం కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ఏళ్లుగా సాగులో ఉన్న వారికి అన్యాయం చేస్తున్నారని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ కాసిపేట, దుబ్బగూడెం భూ బాధితులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం ఓపెన్ కాస్ట్ లో భూమి సాగు చేసుకున్నది మేమైతే, పరిహారం మాత్రం భూమికి సంబంధం లేని వారికి, అక్రమార్కులకు ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. కాసిపేట మండలంలోని దుబ్బగూడెం శివారులోని 146 సర్వే నెంబర్ లోని 67 ఎకరాల భూములు మావి ఎన్నో ఏళ్లుగా సాగు చేశామని, కాని పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ దొంగలకు పరిహారం ఇచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 144లో భూములకు సంబందించి పరిహారం విషయంలో రూ.1.30 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు అధికారులు తెలుపుతున్నారని అన్నారు. ఓసీలో దుబ్బగూడెం గ్రామస్తులు కాకుండా దొంగతనంగా పరిహారం కోసం గ్రామంలోకి వచ్చిన దొంగలకు పరిహారం ఇచ్చారన్నారు. 70 ఏళ్ల నుంచి 67 ఎకరాల్లో సాగు చేసుకున్న 25 మంది రైతులకు నష్టం చేస్తున్నారన్నారు. మాకు న్యాయం చేసే వరకు ఓపెన్ కాస్ట్ ను అడ్డుకుంటామని, ఓసీకి గ్రామాన్ని తీయనీయమన్నారు. ఇటీవల వచ్చిన వారు ఎస్టీల పేరుతో పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారని, వెంటనే అధికారులు వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న బీసీ లు, ఎస్సీలకు ఇవ్వమని, కాని భూముల్లో లేని ఎస్టీలకు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు. ఇదే ఓసీలో గతంలో బీసీలు, ఎస్సీలకు పరిహారం ఇచ్చిన అధికారులు, ఇప్పుడు మాత్రం ఎస్టీలకు ఇస్తామని చెప్పి 70 ఏళ్లుగా సాగులో ఉన్న మాకు కాకుండా కొత్తగా కొంతమంది పరిహారం కాజేసేందుకు వచ్చిన వారి పేర్లు పెట్టి పరిహారం కొట్టేద్దామని చూస్తున్నారన్నారు. కేకే ఓసీ భూముల నష్టపరిహారంలో భారీ అవకతవకలు జరిగాయనలన్నారు. దుబ్బగూడెం గ్రామ ప్రజల పూర్వీకుల నుండి సాగుచేసుకుంటూ వస్తున్న వ్యవసాయ భూములు కేకే ఓసీ ప్రాజెక్టు కారణంగా స్వాధీనం కానున్న నేపథ్యంలో నష్టపరిహారం ప్రక్రియలో తీవ్ర అక్రమాలు, అన్యాయాలు చోటుచేసుకున్నాయన్నారు. మా ఇళ్లకు సంబంధించిన నష్ట పరిహారం, ఫ్లాట్లు మాకు లభించినప్పటికీ, మా ఇళ్ల వెనక ఉన్న వ్యవసాయ భూములకు వచ్చిన రూ.1.30 కోట్ల నష్ట పరిహారం గ్రామ ప్రజలకు ఏ రూపంలోనూ చెల్లించబడలేదన్నారు. ఈ డబ్బులు కొందరు బ్రోకర్లు, ప్రభావశీలుల చేతుల్లో మాయమైపోయయన్నారు. ఈ విషయం పై గ్రామ ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, రెవెన్యూ అధికారులు, సింగరేణి అధికారులు మూడు సార్లు సర్వే చేసినా కూడా ఈ సమస్యకు ఎటువంటి న్యాయమైన పరిష్కారం చూపలేదన్నారు. ఇప్పుడు అయితే అధికారులు కేవలం ఎస్టీలకు మాత్రమే పరిహారం ఇస్తామంటూ కొత్త గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఇది గ్రామంలో నివసిస్తున్న ప్రతి వర్గానికి పూర్తిగా అన్యాయమని, భూములపై నష్టపరిహారం తీసుకున్న వారి వివరాలను పూర్తిగా విచారణ చేసి ప్రజలకు వెల్లడించాలన్నారు. నిజంగా ఇక్కడ పుట్టి పెరిగినవారి కుటుంబ చరిత్ర, నివాసం, పూర్వీకుల భూస్వామ్య వివరాలపై విస్తృత విచారణ చేయాలన్నారు. అవకతవకలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ఎవరికి కూడా నష్ట పరిహారం విడుదల చేయరాదన్నారు. సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖలను వేడుకుంటున్నామని, మాకు న్యాయం జరగకుంటే ఆందోళనలు, నిరాహార దీక్షలు సహా ఏదైనా పెద్ద స్థాయి పోరాటానికి సిద్ధమని దుబ్బగూడెం గ్రామ ప్రజలు స్పష్టం చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి కూడా నేరుగా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బగూడెం, కాసిపేట ఓపెన్ కాస్ట్ భూ బాధితులు బిజ్జూరి రాయలింగు, కందికట్ల చంద్రకళ, గోనెల శ్రీనివాస్, రత్నం రామస్వామి, రామటంకి రాజేందర్ గోనె లచ్చయ్య, కలాలి బాల శంకర్, లక్ష్మీ, నగురారపు సుమన్, పోశం, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు బి.యన్ రెడ్డి పేరును నామకరణం చేయాలి

- నవంబర్ 19న ఇందిరా పార్కు వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలి
- ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న



**చెన్నారావుపేట, నవంబర్ 17(జనంసాక్షి):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న కోరారు. అలాగే ఈనెల 19న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఏఐకెఎఫ్, అఖిల భారత రైతు సమైక్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాపయ్య పేట గ్రామంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడా రు.ఆనాడు నల్గొండ జిల్లాలో సాగునీరు త్రాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువుతో ఆకలి చావులతో అల్లాడుతూ మరోపక్క ఫ్లోరైడ్ తో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతమంతా అవస్థలు పడుతున్న సమయంలో తుంగతుర్తి సూర్యాపేట, కోదాడ ప్రాంతాలతో పాటు ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఎగువ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంత ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ బిఎన్ రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలన్నారు. ఆయన పేరును పెట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల సూర్యాపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరం చేస్తానని ఆయన సంతాప సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయ మన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఈ జిల్లాకు రైతాంగం పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసిన బిఎన్ రెడ్డి పేరును పెట్టాలని చెప్పాడని అది మరిచిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని అనడం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఆశ్చర్యంగా అనిపించిందన్నారు. అంతేకాక దామోదర్ రెడ్డి పేరును ప్రకటించటం సరైంది కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున పరిశీలించి బియన్ రెడ్డి పేరును చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ఆయన పోరాటం ఎప్పటికీ గుర్తుండే విధంగా ఆయన పేరును సూర్యపేట జిల్లాకు, శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ , రైతు సంఘం నాయకులు మెతుకుపల్లి రాజిరెడ్డి, మొగ్గి శ్రీను, కార్మిక సంఘం నాయకులు అబ్బదాసి అశోక్, ఎండి. గోరేమియా, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి



**మహా ముత్తారం నవంబర్ 17 (జనంసాక్షి):** గుండెపోటుతో మహిళ మృతి చెందారు. సోమవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకా రం మండలంలోని స్తంభంపల్లి (పిపి) గ్రామానికి చెందిన జంగిడి పోష మ్మ (53) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉండేదని తెలిపారు. పక్షవాతంవ, షుగర్ ఉండగా దీనికి తోడు సోమవారం ఉదయం తెల్ల వారుజామున గుండె వద్ద నొప్పి వస్తుం దని తెలుపగా ఆర్ఎంపి వైద్యున్ని పిలిచేసరికి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన పోషమ్మ ను చూసి కుటుంబ సభ్యులు అంతా కన్నీరు శోకం తీశారు.

# జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైన సౌజన్యను సన్మానించిన మెపా



**చెన్నారావుపేట, నవంబర్ 17(జనంసాక్షి):** గత నెలలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ జూడో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికైన మండలంలోని జల్లి గ్రామానికి చెందిన చెట్టబోయిన సౌజన్యను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ బాధ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చదువే ప్రపంచం అనుకునే ఈ రోజుల్లో ఒక పేద కుటుంబానికి చెందిన సౌజన్య రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పలువురికి ఆదర్శం అని కొనియాడారు. ముందుండి ప్రోత్సహించిన బాబాయి చెట్టబోయిన శ్రీనివాస్‌ను, తల్లితండ్రులు నరసింహం స్వామి యశోద ముదిరాజ్‌లను సత్కరించారు. అనంతరం నూతన గృహప్రవేశం చేసిన మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష ముదిరాజ్ దంపతులకు పెద్దమ్మ తల్లి చిత్రపటం బహూకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి మహేష్ ముదిరాజ్, సౌజన్య తల్లి తండ్రులు నరసింహస్వామి,యశోద, వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష, చెన్నారావుపేట మెపా నాయకులు రొడ్డ కుమారస్వామి, వాకిటి స్వామి, చంద్రకళ, ప్రదీప్, లక్ష్మీ, శివ, స్వాతి, హంస వెంకట్ నారాయణ, రఘున, మంద బిక్షపతి ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ ముచ్చర్ల మల్లయ్య



**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి):** ఖబడ్దార్ ముచ్చర్ల మల్లయ్య అంటూ బిఆర్ఎస్ నాయకులు ఘాటుగా స్పందించారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమ్ముడుపోయారని ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో కొంత మంది కాంగ్రెస్ నాయకులను ఏజెంట్ గా పెట్టుకొని అనేక అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ప్రజలను దోచుకొని ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ వచ్చిన లబ్ధిదారుల నుండి 50,000 రూపాయలు వసూలు చేసి ముచ్చర్ల మల్లయ్యఏమోసాల మల్లయ్యగా మారిందని అన్నారు. 10,000 రూపాయలు రెండు ఫుల్ బాటిళ్లు తీసుకునే చరిత్ర నీది అని, పెద్దపల్లి జిల్లా రామగుండం చెందిన వారికి బెల్లంపల్లి పట్టణంలో 50,000 రూపాయలు తీసుకొని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. స్వయానా మీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు మీడియా సమక్షంలో మా పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తున్నారని మిమ్మల్ని ఉద్దేశించి అన్నారన్నారు. వాటిని నిరూపించుకొని మీ వయసుకు మించి మాట్లాడితే ఊరుకునేది లేదని అవినీతి బాగోతం, అవినీతి చరిత్ర రాబోయే రోజుల్లో మరిన్ని బయటకు తిస్తామని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల సుందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్, బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, మాజీ కౌన్సిలర్లు భీమా శంకర్, తల్లపెల్లి మల్లయ్య, గోలి శివ, యువజన విభాగం అధ్యక్షుడు సబ్బని అరుణ్, మైనారిటీ అధ్యక్షులు అలీ భాయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దెల గోపి, ధర్మేందర్, హనీఫ్, మణి, సాయి, శ్రీనివాస్, దాగం చరణ్, మీర్జా కలిల్, పాషా, మహేష్, కృష్ణంరాజు, మహేందర్, సంపత్, శ్రీనివాస్, కో ఆప్షన్ వాజిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు



**చెన్నారావుపేట, నవంబర్ 17 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసు అన్నారు. సోమవారం చెన్నారావుపేట గ్రామంలోని నంబర్ వన్ కాలనీలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యం అమ్మకాన్ని చేపట్టాలన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటశివానంద్, ఏవో గోపాల్ రెడ్డి, గిర్దవర్ మహమ్మద్ రషీద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, కందిక సునీల్, ఏటుకూరి జయరాజు, ఏఈఓ తిరుపతి, సిఆర్పి భాగ్యలక్ష్మి, ఆశ జ్యోతి మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత, సీసీలు కట్టయ్య, మంజుల, మాణిక్యం, సుజాత, బాబు, మండల సమాఖ్య అకౌంటెంట్ రజిత, వివో ఏలు సుధా, ఆమని, కోమల, మంజుల, నవ భారతి, పద్మావతి, ఆదర్శ, విజయభారతి సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, బుచ్చయ్యపల్లి గ్రామాలలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర, తూకంలో ఎలాంటి మోసం లేకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. సన్న రకాల వడ్లకు 500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

ఎంపీడీవోకి వినతి పత్రం



**శాయంపేట, నవంబర్ 17 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని దివ్యాంగులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని తల్లి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో పణి చంద్రకి వినతి పత్రం అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరికిల్ల సాంబయ్య , పల్లె బోయిన సారయ్య, అబ్బు రఘుపతి రెడ్డి, శంకర్ లింగం, గడిపె ప్రభాకర్, అశోక్, సామల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూమి హక్కు పరీక్షలు చేసుకోవాలి

- నకిలీ విత్తనాలతో పంట నష్టం జరిగితే చట్టాలను ఆశ్రయించాలి
- రైతు సంక్షేమ కమీషన్ సభ్యుడు భూమి సునీల్



**పాలకుర్తి, నవంబర్ 17(జనంసాక్షి) :** భూమి ఉన్న ప్రతి రైతు ఏడాదికోసారి భూసార పరీక్షలు చేయిస్తున్నట్లుగానే, భూమి హక్కు పరీక్షలు చేయిస్తే భూమి ఉందా లేదా తెలుస్తుందని. రైతు సంక్షేమ కమీషన్ సభ్యుడు భూమి సునీల్ సూచించారు. సోమవారం మండలంలోని పాలకుర్తి, గూడూరు గ్రామాల్లో లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన కలిగించేందుకు సాగు న్యాయ యాత్ర కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భూమి సునీల్ మాట్లాడారు. విత్తనాలు తీసుకునే ముందు రైతులు ఒకటికి రెండు సార్లు పరిశీలించి కొనుగోలు చేయాలని అన్నారు. వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును తీసుకొని దానిని భద్రపరచాలని సూచించారు. అంతే కాకుండా విత్తనాలు కొనుగోలు చేసిన బ్యాగు కాని, డబ్బాను దాచాలని సూచించారు. విత్తనాలు మొలకెత్తక పోతే నకిలీ విత్తనాలుగా భావించాలని అన్నారు. అయితే రైతులు నకిలీ విత్తనాల వల్ల పంట నష్టం జరిగితే రోడ్డెక్కి దర్నాలు, రాస్తారోకోలు చేయకుం డా నేరుగా వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఖమ్మం, నల్లగొండ, మెదక్ జిల్లాలో సాగు యాత్రను పూర్తి చేసి, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో సాగు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. 1000 గ్రామాలు, 33 జిల్లాల్లో ఈ సాగు యాత్రను కొనసాగించి డిసెంబరు 10న హైదరాబాద్ లో ముగుస్తుంద న్నారు. చెరువులను కాపాడుకోవాలని, ఎవరైన చెరువులను అక్రమిస్తే భూ అక్రమణ చట్టం ప్రకారం 1905 కింద వారిపై చర్యలు తీసుకోవచ్చని అన్నారు. పండించిన పంటలను అమ్ముకోవడానికి రైతులు ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ మార్కెట్ల చట్టం 1966ను అమలు చేసిందని అన్నారు. రైతులు వ్యవసాయ చట్టాలను సమస్యలపై అవగాహన కల్పించడానికే ఈ సాగు న్యాయ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న, తహసీల్దార్ శ్రీధర్, ఏడీఏ పరశురాం, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల- భాస్కర్, ఏవో కర్ణాకర్, ఏఈవోలు రాధిక, సువర్ణ ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలను పొందాలని కోరారు.

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పూర్తిగా పారదర్శకంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

**ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం**

మంగళవారం రేగొండ మండలంలోని భాగిర్థిపేట గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవానికి రావాలని కోరుతూ భాగిర్థిపేట, దుంపిల్లపల్లి గ్రామాలకు చెందిన గౌడ కులస్తులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు చెన్నాపూర్ గ్రామంలో ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు, కార్యకర్తలు ఉన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియాలోని ఆర్కే7 బొగ్గు గనిలో జనవరి 1వ తేదీ నుండి అక్టోబర్ 30వ తేదీ వరకు కనీసం 150 మస్టర్లు చేయని గైర్హాజరు ఉద్యోగులకు జీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఉద్యోగులు ప్రతినెల 20 పైన మస్టర్లు చేయాలని సూచించారు. సమస్యలు ఉన్నాయని ఉద్యోగానికి హాజరు కాకపోతే మరిన్ని సమస్యలు ఏర్పడతాయని, ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతాయని దీనిని దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్కరు విధులకు హాజరవుతూ సంస్థ పురోగతిలో తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే7 గని గ్రూప్ ఏజెంట్ కుర్మా రాజేందర్, గని మేనేజర్ తిరుపతి, గని సంక్షేమాధికారి శంతన్, పిట్ కార్యదర్శి సారయ్య పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ



**బెల్లంపల్లి, నవంబర్ 17 (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలంలో సోమవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేప పిల్లల పంపిణీలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందించి వారిని ఆర్థికంగా ఆదుకుటుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రథమ మండల పూజ

**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ప్రథమ మండల పూజ కార్యక్రమం నిర్వహించారు, ఉదయం గణపతి హెూమం, ధ్వజారోహణం కార్యక్రమం , మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం పెద్ద ఎత్తున మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళా భక్తులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కుటుంబరావు, అయ్యప్ప గురు స్వాములు కోడి రమేష్, రాయ మల్లు, మంగమూర్తి, శ్రీకాంత్ స్వాములు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పాటించాలి

భూపాలపల్లి నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆధునిక, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో, ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియా బ్యాంక్ జిల్లాలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియా బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం వలన వ్యాపారులకు, రైతులకు, సాధారణ ప్రజలకు ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు సౌలభ్యత కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు, సబ్సిడీలు, ఇతర ప్రాధాన్యత రంగాలకు బ్యాంకింగ్ సేవలను ప్రజలకు సులభంగా అందించి సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం తిరుపతి, ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కేశవరావు, జోనల్ మేనేజర్ సుధాకర్ రావు, భూపాలపల్లి శాఖ బ్యాంక్ మేనేజర్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలి**

జిల్లాలో వైద్యసేవలు నాణ్యతగా, పారదర్శకంగా అందించడానికి ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, క్లినిక్స్ నమోదు, పునరుద్ధరణ ప్రక్రియలను సమీక్షించారు.

**అనారోగ్యంతో ఉన్న ఐలమ్మ కు వీల్ చైర్ అందజేత**

చిట్యాల మండలం ఏఆర్ పల్లి గ్రామానికి చెందిన పి.ఐలమ్మ లోకోమోటర్ వ్యాధితో బాధపడుతూ నడవలేక పోతున్నానని తనకు వీల్ చైర్ ఇప్పించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐలమ్మకు తక్షణమే వీల్ చైర్ మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో తన సమస్య పట్ల తక్షణమే స్పందించి వీల్ చైర్ అందచేయడం పట్ల ఐలమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల దోపిడి నుండి సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలి



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 17, (జనంసాక్షి) :** జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ కోసం సింగరేణి పెన్షన్ దారుల నుండి మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసుకుంటు న్నారని సింగరేణి విశ్రాంత కార్మికుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతృత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా లోని మీ సేవ కేంద్రాల యాజమాన్యాల దోపిడి నుండి వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలని కోరారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు జిల్లాలోని మీ సేవ కేంద్రాలలో జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ తీసుకుంటేనే సింగరేణి పెన్షన్ దారులకు ప్రతి నెల వారి వారి బ్యాంకు ఖాతాలలో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని తెలిపారు . ఒక కోల్ మైన్స్ పెన్షన్ కు 50 రూపాయిలు సీపీఎంఆర్ఎస్ ఉద్యోగి వారి జీవిత భాగస్వామికి సంబంధించిన మెడికల్ హెల్త్ కార్డు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ కు 75 రూపాయిలు తీసుకునే విధంగా జిల్లాలోని మీ సేవ కేంద్రాల యజమానులకు ఆదేశాలు ఇవ్వగలరని జిల్లా అదనపు కలెక్టర్ ను కోరారు. జిల్లా నాయకులు ఏ గంగయ్య , బియ్యాల ప్రభాకర్ రావు , జెడి బీరయ్య, సీహెచ్.వైకుంఠం, కె రాజిరెడ్డి, డి సాయిలు, కస్తూరి సూర్యం పాల్గొన్నారు

## మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి

**హెచ్ఎంఎస్ డిమాండ్**




**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి) :** సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు డిమాండ్ చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలంకావడంతో కార్మిక సమస్యలపై హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ హైమద్ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముట్టడిని కార్యక్రమన్నీ కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి మేనేజ్మెంట్ మొండి వైఖరిని నిరసిస్తూ ఈనెల 19న హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ముట్టడిని హెచ్ఎంఎస్ నాయకులు, కార్యకర్తలు కార్మికులు, శ్రేయోభిలాషులు విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ ఎం శివారెడ్డి సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎండీ ఓజియర్ పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలి

**ఎంసిపిఐయూ డిమాండ్**

**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి) :** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ కాలువకు ఎంసిపిఐయూ వ్యవస్థాపకుడు, అమరజీవి, మాజీఎంపీ కామ్రేడ్ బీమ్ రెడ్డి నరసింహ రెడ్డి పేరు పెట్టాలని ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి ఎంసిపిఐయు పార్టీ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆదర్శాలను త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించాలని, ఈ క్రమంలో ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు కామ్రేడ్ బిఎన్ రెడ్డి పేరు పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా పాఠ్యాంశాలలో చేర్చి శృతి చిహ్నాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో తెలంగాణ విముక్తి చేసిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ నిర్మించాలని తద్వారా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా వాసులకు సాగు త్రాగు నీటిని అందించాలని ఎంతో పోరాడి అప్పటి పాలకులపై ఒత్తిడి తెచ్చి సాధించిన బిఎన్ రెడ్డి పేరును ఎస్సారెస్పీ రెండవ దశ కాలువకు పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువకు బిఎన్ రెడ్డి పేరు పెట్టాలని, ట్యాంకుబండ్ పై బియన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని, శృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

# విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి



**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి)**విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకొని ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని మండల విద్యాధికారి మల్లేశం, మాదారం ఎస్సై సౌజన్య అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పోటీలను నారీ యువశక్తి ఫోరం ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక భారతదేశంలో మహిళల పాత్ర అనే అంశం మీద ఉపన్యాసం, డిజిటల్ యుగంలో మహిళా రక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినిలు సుమారు 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అచులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దత్తాత్రేయరావు, బిజెపి సీనియర్ నాయకులు పులగం తిరుపతి, దూడపాక భరత్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయురాలు సుమన చైతన్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులవి సంస్కారం లేని మాటలు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ

**బెల్లంపల్లి, నవంబర్ 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో ప్రతిపక్షం నాయకులు ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో, ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవినీతిపై ప్రశ్నించినందుకు అర్థంలేని మాటలు ప్రతిపక్షం మీద మాట్లాడడం సిగ్గు మాలిన చర్యగా భావిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య పెట్టిన ప్రెస్ మీట్ లో పూర్తిగా మతిస్థిమితంతో మాట్లాడారా అని ప్రశ్నించారు. ఆయన మాట్లాడే ప్రతి మాట తడబడుతూ ఉందని అన్నారు. బండి ప్రభాకర్ ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేస్తే ఎవడినైనా తాటాతీస్తాం, వాడు విడు అని బెదిరింపు మాటలు చెయ్యడం ఇతర రాజకీయ నాయకులను ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా అన్నారు. కాంగ్రెస్ నాయకులు పూర్తిగా మత్తులో మాట్లాడారని ప్రజలు అందరూ గమనించారని అన్నారు. వాళ్ళ పార్టీ నాయకులే ఇందిరమ్మ ఇండల్లో అవినీతి జరిగింది అని అంటుంటే ఇంకా ఎలాంటి సాక్ష్యాలు కావాలని ప్రశ్నించారు. వ్యక్తిగత మాటలకు రాజకీయం లో చోటు లేదన్నారు. అలా మాట్లాడాలి అనుకుంటే మీ వ్యక్తిగతం ఏంటి అనేది బెల్లంపల్లి ప్రజానికానికి అందరికీ తెలుస న్నారు. 5000లతో మొదలై లక్షలలో వసూలు, ఇలా మం దు చిందు, పొందు ఇలాంటివి మాట్లాడాల్సి వస్తుందన్నారు. మీ ఎమ్మెల్యే బెల్లంపల్లి ప్రజల ఓట్లతో గెలిచి హైద్రాబాద్ లో పాలిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యపై, ప్రభుత్వ పథకాల అవినీతిపై, ఆరోప ణలు, అభ్యం తరాలు చేయడడానికి స్థాయి అక్కర్లేదన్నారు. ఎమ్మెల్యే ను కలవాలంటే మీనాయకులు, మీరే హైదరాబాద్ కి పోవాల్సి వస్తుందన్నారు. ఇంకా మీరు మాట్లాడుతున్నారా అంటూ ఎద్దేవా చేశారు. చేతనైతే మీ ఎమ్మెల్యేని బెల్లంపల్లిలో వారానికి కనీసం 3 రోజులు అయినా క్యాంపు కార్యాలయంలో ఉండమని వేడుకోవా లన్నారు. ఒక జాతీయ పార్టీలో ఉన్నప్పుడు రాజకీయ నాయకులతో ఎలా మాట్లాడాలి అనేది కూడా నేర్చుకోవాలని చురకలు అంటించారు.లేకుంటే మా బీజేపీ పార్టీలోకి రండి క్రమశిక్షణ పాఠాలు నేర్పిస్తుందన్నారు. ఇంకోసారి అర్థరహితంగా మాట్లాడితే మేము కూడా అదే బాష మాట్లడాల్సి వస్తుందని హెచ్చరించారు.



## భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 17 ( జనం సాక్షి ) :**పద్మశాలి కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ భక్త మార్కండే య ఆలయంలో కార్తీకమాస చివరి సోమవారం భక్తుల తో ఆలయం కళ కళలాడింది.రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోగల శ్రీ భక్తమార్కండేయ దేవాలయప్రాంగణం లో నూతనంగా ఏర్పాటు చేసిన దర్వాజా ప్రారంభం చేశారు. భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పద్మశాలి కులస్తు లు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ భక్త మార్కండేయ స్వామికి పూజలునిర్వ హించారు. పండి తులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసి నైవేద్యాలు సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవ స్వామి ఆల యకమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా, రఘు నాథపల్లి గ్రామ పద్మశాలి కులస్తులు కరిమికొండ వెంక టేశ్వర్లు, చింతకింది బిక్షపతి,గుండె కృష్ణమూర్తి, తల కొక్కుల బిక్షపతి, కరీంకోండ సిద్దయ్య, అంబటి బాల రాజు, చింతకింది కృష్ణమూర్తి, గుండ మధు, గుండె ఎల్లయ్య, కరీంకోండ నాగేష్, సీతయ్య, కారంపూడి సాంబమూర్తి, మంతెన ఉప్పలయ్య, లక్ష్మీ నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారు జామున ప్రయాణాలు చేయకండి

**ఏటూరునాగారం,నవంబర్17(జనంసాక్షి).**వాతావరణంలోపొగమ ంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్ల వారు జామున ప్రయాణాలు చేయద్దని వాతావరణంలో పొగమం చు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఎస్ఐ రాజ్ కుమార్ ప్రజలను కోరారు. ఏటూరునా గారం లో రాత్రి, తెల్లవారు జామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు లరని సూచించారు.అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమ యంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త లను సీపీ సూచింస్తూ, వాహనాలను వేగంగా నడపొద్దని, వాహ నదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలు పులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలూే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లనులోబీమ్‌లోఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.



# ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళల ధర్నా

## సిఐకి వినతి పత్రం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 17 ( జనం సాక్షి)** మద్యం షాపుల ఏర్పాటు వల్ల, మందుబాబులు మద్యం సేవించడం వల్ల తమకు ఇబ్బందులు తప్పడం లేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళలు ఆందోళనకు దిగారు. కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పంచశీలనగర్ గ్రామానికి చెందిన బెంగాలీ మహిళలు ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ పట్ల మద్యం తాగిన వారు అసభ్యంగా ప్రవర్తిస్తు న్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నపిల్లలు, బాలికలు అని చూడకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామం మధ్యలో నుండి డబుల్ రోడ్డు ఉన్నందున వచ్చి వెళ్లే ద్విచక్ర వాహనదారులు, ఇతరులు ఇక్కడ అడ్డవేసి అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే తమ గ్రామం నుంచి మద్యం షాపును తరలించాలని వారు ఎక్సైజ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు ముంజం ఆనంద్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎంతసేపటికి ఆదాయం పైన ఉన్న ధ్యాస, ప్రజలు ముఖ్యంగా మహిళల బాగావులపై లేదని విమర్శించారు. వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం షాపును అక్కడినుంచి తరలించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది ఉద్యోగి స్రవంతికి మహిళలు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం సైతం ఇక్కడ మహిళలు ఆందోళన చేయడం కొసమెరుపు . కానీ అప్పట్లో అధికారులు మధ్యలో షాపును మార్చడంలో ఇబ్బందులు ఎదుర్కోవడంతో అప్పట్లో మార్పు సాధ్యం కాలేదని అధికారుల ద్వారా తెలిసింది.

# కమిషనర్ సారు- మా రోడ్డు బాగుచేయండి



**ఖానాపూర్, నవంబర్17, (జనంసాక్షి)** ఖానాపూర్ పట్టణంలోని 8వ వార్డులోని మంగలి హరీష్ ఇంటి ప్రక్కన ఉన్న సీసీ రోడ్డు ట్రాక్టర్ మొరం వెళ్లిన తర్వాత సగం కుంగిపోయి పెద్ద మోరిగా మారింది. మూల మలుపు వద్ద ఉండటంతో ద్విచక్ర వాహనాలు పలుమార్లు ప్రమాదానికి గురవుతుండగా, స్కూల్ పిల్లలు కూడా పడిపోనే పరిస్థితి నెలకొంది.ఇప్పటికే ఇరుకైన ఈ రహదారి, సగం భాగం కుంగిపోవడంతో ప్రజలకు తీవ్రమైన ఇబ్బందిగా మారింది.అధికారులుకు ఎన్నిసార్లు విన్నవించినా అధికారుల స్పందన లేకపోవడంతో కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."మా ప్రాణాలు పణంగా పెట్టుకుని రాకపోకలు చేస్తున్నాం కమిషనర్ సారు వెంటనే రోడ్డు మరమ్మతు చేయండి" అని ప్రజలు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి



**ఖానాపూర్ నవంబర్ 17 (జనం సాక్షి)** ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మస్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి లాభాలు గడించాలని సూచించారు. సిబ్బంది అందుబాటులో ఉంటారని రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు ఆకుల వె%శీ%క గౌడ్, నిట్ట రవి, శంకర్, గాజుల గంగన్న, నరసయ్య లతోపాటు సీఈవో భూమి ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు కాటారం గురుకుల విద్యార్థి



**కాటారం నవంబర్ 17 (జనం సాక్షి ):** కాటారం ట్రైబల్ గురుకులంహ్యాండ్బాల్ అకాడమీ క్రీడాకారుడు ఈ నెల 7నుండి 9 వరకు మహబూబ్నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారుడు అజయ్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించి అందులో జాతీయ స్థాయి కి ఈ నెల 27 నుండి 30వరకు కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరి ఎంపిక పట్ల భూపాలపల్లి జిల్లా కార్యదర్శి జైపాల్ ప్రెసిడెంట్ శిరంగి రమేష్ అభినందన తెలిపారు. కలశాల ప్రిన్సిపాల్. రాజేందర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య పిడి మహేందర్, పిటి శ్రీనివాస్ కోచ్ మూల వెంకటేష్ ఉపాధ్యాయులు హార్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అష్ట నామాల శివ గిరి శివాలయంలో ఘనంగా లింగాభిషేకం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 15 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులోని ఓంశ్రీఓం బండలగట్టు అష్టనామాల శివగిరిశివాలయం లో పంచ భూతల భూగర్భలింగాలకు కార్తీక మాసం చివరి సోమ వారం రోజున పంచామృతం లతో అతి వైభవంగా లింగాభిషేకం చేయడం జరిగింది. ఆలయ దాత,శాశ్వత పూజారి వేల్పుల గట్టయ్య స్వామి ఆధ్వ ర్యంలో లింగాభిషేఖంతోపాటు ప్రత్యేక పూజలు ఘనం గా నిర్వహించారు. భక్తులు ఆవు నేతితో తయారు చేసిన వత్తులు నూనె, కొబ్బరి కాయలు, 360 వత్తులు 1008 వత్తులు వెలిగించారు. ఓం శ్రీ ఓం బండల గట్టు అష్ట నామాల శివ గిరి ప్రదక్షిణ చేసే శిఖరం మీద శివా లయంలో కార్తీక మాసం చివరి సోమ వారం రోజున స్వామి వారు హారతి ఇచ్చి తిరు ఓం నమః శివాయ దీపం వెలిగించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని కోరిన కోరికలు తీర్చమని భగవంతుని వేడుకని మొక్కులు చెల్లించారు. కార్తీక మాస చివరి సోమవారం సందర్భం గా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధికార ప్రతినిధిగాజంగిడి శ్రీనివాస్



**మహా ముత్తారం నవంబర్ 17 (జనం సాక్షి)**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడి పల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని స్తంభంపల్లి (పీపీ) గ్రామానికి చెందిన జంగిడి శ్రీనివాస్ ని మండల అధికార ప్రతినిధి గా నియమించినట్లు మండల అధ్యక్షులు రామగిరి రాజు గౌరవ అధ్యక్షులు లింగమళ్ళ సదవలి రావ్ వారిని నియమించినట్లు తెలి పారు.ఈ సందర్భంగా జంగిడి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తను అంబేద్కర్ ఆశయాలను ప్రతి పల్లె పల్లె తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.తన నియామకానికి సహకరించిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శినాయకులు పీక కిరణ్, అజ్మీర పులసింగ్, కందుగుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గావాయ్ పై దాడిని ఖండిస్తూ ఢిల్లీలో నిరసన



**మల్హార్,నవంబర్17(జనంసాక్షి)** జస్టిస్ గావాయ్ పై జరిగిన దాడి ని ఖండిస్తూ సోమవారం రోజున ఢిల్లీలో జరుగుతున్న నిరసన సభకు హాజరైన ఎమ్మార్పిస్ మల హార్ రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ.జస్టిస్ గవాయ్ పైన జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న నిరసన సభలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ,సిరిపంగ చంటి మాదిగ, పూణపాకల కుమార్ మాదిగ, ఎమ్మెస్ పి మండల నాయకులు కన్నూరు సారయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం



### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 17 (జనం సాక్షి) :**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ, మహిళా సమాఖ్య కార్యాలయాల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, హెల్ప్ డెస్క్, ల్యాబ్, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, ఛాతీ, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను అందిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీపీ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ సంతాజీ, సీఐ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం, నవంబర్ 17 (జనం సాక్షి ):** రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మరావుపేట,బుద్ధారం,గణపురం,కొత్తపల్లి గ్రామాల్లో అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సక్రమంగా చేపట్టాలని రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. రైతుల కోసం మనం ఉన్నామని విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, భూపాల్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దూడపాక శంకర్, పిఏసిఎస్ డైరెక్టర్ పూజారి రాజేందర్ గౌడ్, ఎండి చోటే మియా, వడ్లకొండ నారాయణ గౌడ్, ఐకెపి ఎపిఎం ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను చేరదీసి ఆదరిస్తే దైవాన్ని పూజించినట్లే

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** వయోవృద్ధులను చేరదీసి ఆదరిస్తే దేవుణ్ణి పూజించినట్లేనని నాగరాజు పల్లె మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండలంలోని నాగరాజు పల్లె గ్రామ శివారు పంతులు పల్లె గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ వృద్ధుల సామాజిక,ఆర్థిక బాధ్యతలను కుటుంబ సభ్యులు తీసుకోవాలని తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితులను నిత్యం పర్యవేక్షిస్తూ కంటికి రెప్పల కాపాడుకోవాలన్నారు. తన సొంత ఖర్చులతో వృద్ధులకు పండ్లు, చీరలను పంపిణీ చేసే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు కదురు పుల్లమ్మ, ఉట్కూరి సరోజన, ఆసం చిలకమ్మా, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్క, మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయుడు రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీఏ అధికారుల వాహనాల తనిఖీలు



**తొర్రూరు , నవంబర్ 17 (జనం సాక్షి ) :** మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఆర్టీఏ శాఖ అధికారులు అకస్మాత్తుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పలువురు వాహనదారుల పత్రాలను ఆర్టీఏ అధికారి వెంకట్ రెడ్డి పరిశీలించారు. తొర్రూరు పట్టణ శివారు ఖమ్మం, వరంగల్ రహదారిపై ప్రధానంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలు, ఫిట్నెస్ గడువు ముగిసిన వాహనాలు, పక్కా పత్రాలు లేని రవాణా వాహనాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.తనిఖీల్లో వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికేట్, అనుమతిపత్రం, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలను అధికారులు పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు చలాన్లు జారీ చేసి, కొన్నింటిని నిలిపివేసినట్లు సమాచారం.అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని తెలిపారు. రవాణా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మీ సేవ కేంద్రాల దోపిడి నుండి సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలి



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 17, (జనంసాక్షి)**జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ కోసం సింగరేణి పెన్షన్ దారుల నుండి మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తీసుకుంటున్నారని సింగరేణి విశ్రాంత కార్మికుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు . సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతృత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు .మంచిర్యాల జిల్లా లోని మీ సేవ కేంద్రాల యాజమాన్యాల దోపిడి నుండి వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలని కోరారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు జిల్లాలోని మీ సేవ కేంద్రాలలో జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ తీసుకుంటేనే సింగరేణి పెన్షన్ దారులకు ప్రతి నెల వారి వారి బ్యాంకు ఖాతాలలో పెన్షన్ డబ్బులు జమ అవుతాయని తెలిపారు . సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అవసరాన్ని ఆసరా చేసుకొని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చిన విధంగా, ఇష్టారిత్య ఒక్కొక్క మీ సేవా కేంద్రాల యజమానులు ఒక్కో పెన్షన్ దారు నుండి 100 నుండి 200 రూపాయిల వరకు తీసుకుంటూ చదువురాని సింగరేణి విశ్రాంత పెన్షన్ దారులను దోపిడీకి గురి చేస్తున్నారని తెలియజేశారు . ఒక కోల్ మైన్స్ పెన్షన్ కు 50 రూపాయిలు %జూవీ=వా% ఉద్యోగి వారి జీవిత భాగస్వామికి సంబంధించిన మెడికల్ హెల్త్ కార్డు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ కు 75 రూపాయిలు తీసుకునే విధంగా జిల్లాలోని మీ సేవ కేంద్రాల యజమానులకు ఆదేశాలు ఇవ్వగలరని జిల్లా అదనపు కలెక్టర్ ను కోరారు. . జిల్లా నాయకులు ఏ గంగయ్య , బియ్యాల ప్రభాకర్ రావు , జెడి బీరయ్య కె రాజిరెడ్డి , , కస్తూరి సూర్యం తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణపై ప్రత్యేక డ్రైవ్

### ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి మాజీ ఉద్యోగుల ందరికీ (పెన్షనర్లకు) సిపిఆర్ ఎంఎస్ రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే పెన్షన్, సిపిఆర్ఎంఎస్ సౌకర్యాన్ని నిరంతరాయంగా పొందుటకు గాను, ప్రతి పెన్షనర్ తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్(జీవన్ ప్రమాణ్) ను సమర్పించడం/నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేశారు. పెన్షనర్ల సౌకర్యార్థం, ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు, యాజమాన్యం రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ నెల 19నుండి రెండురోజుల పాటు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు స్థానిక సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, పెన్షనర్ల ందరూ ఈ ప్రత్యేక సదుపాయాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ నమోదు కోసం తమ వెంట ఆధార్ కార్డు, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీ నంబర్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌తో లింక్ మొబైల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

## రేపు బస్సుజాత విజయవంతం చేయాలి

### సిపిఐ రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి, నవంబర్ 17(జనం సాక్షి)** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగే మహాసభను విజయవంతం చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 15న కొమరం భీం జిల్లా జూడోగట్ల నుండి ప్రారంభమైన బస్సు జాత రేపు మధ్యాహ్నం ముల్కనూరుకు చేరుకోనుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ తెలిపారు.జాతకు సీనియర్ సిపిఐ నాయకులు,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కలపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవని శంకర్ నాయకత్వం వహించనున్నారని చెప్పారు. జాతను భీమదేవరపల్లి మండల పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ముల్కనూర్ లోఅంబేద్కర్ కూడలి వద్ద సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆదరి రమేశ్, బోడ బాలరాజు ,ఖమ్మంపల్లి కిషోర్, కొండ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నడి రడ్డుపై కార్ పార్కింగ్ అరగంటసేపు ట్రాఫిక్ జామ్



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 17 (జనం సాక్షి**ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్టు కారు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ ఆయన సంఘటన సోమవారం జరిగింది. వరంగల్ నగరంలోని ఇంతజార్ గంజ్ పోలీస్ స్టేషన్ వద్ద ఓ వ్యక్తి నడిరోడ్డుపై కార్ పార్కింగ్ చేసి వెళ్లడంతో నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో వాహనాలు ఒక్కసారిగా ఆగిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో అక్కడే ఉన్నటువంటి ట్రాఫిక్ పోలీస్లు వచ్చి సంబంధిత కారు యజమానికి ఫోన్ చేసి పిలిపించడం తోపాటు అక్కడ నుంచి కారు తొలగించేలా చేశారు. అంతేకాకుండా తమ వద్ద ఉన్న ట్యాబ్లో కారు ఫోటోను తీసుకున్నారు. అదేవిధంగా ఇంత జార్గంజ్ పోలీస్ స్టేషన్ నుంచి బట్టల బజారు వైపు వెళ్లే మూల మలుపు దగ్గర కూడా ట్రాలీ ఆటోలు నిలపడం వల్ల కూడా ట్రాఫిక్ జామ్ అవుతుందన్న సంగతి గమనించి వారిని కూడా అక్కడి నుంచి పంపించి వేశారు.

## కిషన్రావుపల్లి ఫారెస్ట్ రహదారి పనులు షురూ

### మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు

**మల్హర్,నవంబర్17(జనం సాక్షి)**ఖమ్మంపల్లి - తాడిచర్ల టూ భూపాలపల్లి వయా కిషన్రావుపల్లి అటవీ మార్గంగా భూపాలపల్లి 01 ఇంక్లైన్ గని వరకు ఇటీవల స్టేజ్ టూ పర్మిషన్ వచ్చిన విషయం తెలిసిందే కాగా అటవీ మార్గాన రోడ్డు పనులు చేపట్టేందుకు సోమవారం రోజు రహదారి పనులు,చెట్ల తొలగింపు ప్రక్రియ పనులను మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు మాట్లాడుతూ అతి త్వరలోనే జిల్లా కేంద్రం వరకు రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరవుతుందని హర్షం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులు చకచక సాగేందుకు కృషి చేస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, రావు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతుల పట్ల కేంద్రప్రభుత్వం మొండి వైఖరి విడాలి

### చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 17 ( జనం సాక్షి )** :పత్తి రైతుల పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవరిస్తున్న తీరు దారుణంగాఉన్నదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ విమర్శించారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరుగుతుంటే తెలంగాణలో ఉన్న బీజేపీ ప్రజాప్రతినిధులు ఏంచేస్తున్నారు అని ప్రశ్నించారు. ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించడం దారుణం అని 8-12 శాతం మీంచిఉంటే పత్తి కొనుగోలు చేయమని కాపాస్ కిసాన్ యాప్ ద్వారా మార్కెట్ కు తెచ్చే పత్తి పంటను తేదిని స్లాబ్ బుక్ చేయాలనీ నిబంధనలుపెట్టడంవిడ్డు రంగా ఉన్నదని గ్రామాలలో రైతులు స్మార్ట్ ఫోన్ పట్ల ఎంతమేరకు అవగాహన కలిగి ఉన్నారని ప్రశ్నించారు. వర్షాల వల్ల పత్తిలో 18 శాతం తేమ వస్తుందని అన్ని జాగ్రత్తలు తీసుకున్న 12 శాతం మించి వస్తుందని అన్నారు సిసిఐ అంక్షలతో పత్తిని కనీసం మద్దతు ధర కన్నా తక్కువ ధరలకు వ్యాపారస్తులకు అమ్మే దుస్థితి వస్తుందని కింటాకు 2 వేల రూపాయల చొప్పున నష్ట పోతున్నారని కిసాన్ కసాబ్ యూత్ కౌలు రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. సీసీఐ తో ప్రైవెట్ వ్యాపారులతో కుమ్ముకు ఐనరాని వచ్చిన లాభాలను వారే పంచుకుంటున్నారు పత్తి పంటపై సుంకాన్ని 20 శాతం పెంచాలని.పత్తిపై అంక్షలు వెంట నే ఎత్తివేయాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పత్తి రైతులకు ఐక్యంచేసి ఉద్యమించు తామని డిమాండ్ చేశారు.

## రైతులు భూమి హక్కు పరీక్షలు చేసుకోవాలి

### నకిలీ విత్తనాలతో పంట నష్టం జరిగితే చట్టాలను ఆశ్రయించాలి




**పాలకుర్తి, నవంబర్ 17(జనంసాక్షి)** భూమి ఉన్న ప్రతి రైతు ఏడాదికోసారి భూసార పరీక్షలు చేయిస్తున్నట్లుగానే, భూమి హక్కు పరీక్షలు చేయిస్తే భూమి ఉందా లేదా తెలుస్తుందని. రైతు సంక్షేమ కమీషన్ సభ్యుడు భూమి సునీల్ సూచించారు. సోమవారం మండలంలోని పాలకుర్తి, గూడూరు గ్రామాల్లో లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన కలిగించేందుకు సాగు న్యాయ యాత్ర కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భూమి సునీల్ మాట్లాడారు. విత్తనాలు తీసుకునే ముందు రైతులు ఒకటికి రెండు సార్లు పరిశీలించి కొనుగోలు చేయాలని అన్నారు. వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును తీసుకొని దానిని భద్రపరచాలని సూచించారు. అంతే కాకుండా విత్తనాలు కొనుగోలు చేసిన బ్యాగు కాని, డబ్బాను దాచాలని సూచించారు. విత్తనాలు మొలకెత్తక పోతే నకిలీ విత్తనాలుగా భావించాలని అన్నారు. అయితే రైతులు నకిలీ విత్తనాల వల్ల పంట నష్టం జరిగితే రోడ్డెక్కి దర్నాలు, రాస్తారోకోలు చేయకుం డా నేరుగా వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఖమ్మం, నల్లగొండ, మెదక్ జిల్లాలో సాగు యాత్రను పూర్తి చేసి, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో సాగు యాత్ర కొనసాగుతుందని పేర్కోన్నారు. 1000 గ్రామాలు, 33 జిల్లాల్లో ఈ సాగు యాత్రను కొనసాగించి డిసెంబరు 10న హైదరాబాద్ లో ముగుస్తుంద న్నారు. చెరువులను కాపాడుకోవాలని, ఎవరైన చెరువులను అక్రమిస్తే భూ ఆక్రమణ చట్టం ప్రకారం 1905 కింద వారిపై చర్యలు తీసుకోవచ్చని అన్నారు. పండించిన పంటలను అమ్ముకోవడానికి రైతులు ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ మార్కెట్ల చట్టం 1966ను అమలు చేసిందని అన్నారు. రైతులు వ్యవసాయ చట్టాలను సమస్యలపై అవగాహన కల్పించడానికే ఈ సాగు న్యాయ యాత్ర చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న, తహసీల్దార్ శ్రీధర్, ఏడీఏ పరశురాం, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల-భాస్కర్, ఏవో కర్ణాకర్, ఏఈవోలు రాధిక, సువర్ణ ఉన్నారు.

## నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు



**ఏటూరునాగారం,నవంబర్ 17(జనంసాక్షి).**మండలం కేంద్రం లోని మార్కెట్ ఏరియాలో అన్ని కిరాణా షాపులలో ఎస్ఐ రాజకుమార్, నరేష్ లు సిబ్బందితో నార్కోటిక్ స్నిపర్ డాగ్ తో విస్తృత తనిఖీలు చేశారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు మరియు చిన్న పిల్లలకు గుట్కా, సిగరెట్లు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.

# మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి

**వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం...**



**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 17(జనంసాక్షి):** మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 18, 19వ డివిజన్ లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అందుబాటు లో ఉన్న ఖాళీ స్థలం చుట్టు కంచె (ఫెన్సింగ్) వేయాలని ఒకవేళ ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అట్టి మండల పరిధి లో గల తహసీల్దార్ కు ఫిర్యాదు చేయాలని సూచించాలని ,మై జీ డబ్ల్యూ ఎం సి ఆప్ గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ కు వచ్చి ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే ఈ అప్ లో ఫిర్యాదు చేసేలా నగర వాసులకు అవగాహన కలిగించేలా అధికారులు వార్డు ఆఫీసర్లు సిబ్బంది కృషి చేయాలని వివిధ అభివృద్ధి పనులకు చెందిన డాక్యుమెంట్స్ (ఏం బి లు) తదితరాల పత్రాల కదలిక తో పాటు బిల్లుల చెల్లింపు లు సంబంధిత ఫైల్స్ అకౌంట్స్ వరకు చేరే ప్రక్రియ జీ ఐ ఎస్ ద్వారా నమోదు జరగాలని దీని వల్ల భవిష్యత్తులో ఫైల్ కదలిక లు సులభం గా చూడవచ్చని ఇందుకోసం అధికారులకు సాంకేతిక శిక్షణ అందించేలా చూడాలని ,అసెస్మెంట్ ల సమాచారం తప్పుగా నమోదు ఐన తరుణం లో అట్టి గృహాలకు 25 సార్లు పెనాల్టీ విధించిన నేపథ్యం లో వాటిని తొలగించడానికి మిషన్ మోడ్ లో చేపట్టి డివిజన్ ల వారిగా ఆర్ ఐ లకు జాబితాలు అందజేసి వారి పరిధి లో 25 సార్లు పెనాల్టీ పడిన నిర్మాణాలకు తొలగింపు చేసి వారు ఇప్పటి వరకు బకాయి పడి ఉన్న ఆస్తి నల్ల పన్ను ల మొత్తాన్ని చెల్లించేలా చూడాలని కమిషనర్ అన్నారు. గ్రీవెన్స్ ఫిర్యాదుకు సంబంధించిన శానిటేషన్ వీధి దీపాలు టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన ప్రతి వారం అందజేసిన ఫిర్యాదుల పురోగతిని కాల్ సెంటర్ సిబ్బంది ఫిర్యాదు దారులకు ఫోన్ చేసి సమస్యల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి స్టేటస్ ను రికార్డులో నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నర్సంపేట నవంబర్ 17 (జనం సాక్షి) :** నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట, రాజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి, మధిర, భాంజీపేట, మహేశ్వరం, కమ్మపల్లి, సర్వాపురం సెంటర్లని పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణా రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2389/- సి గ్రేడ్ ధాన్యానికి 2369/- ప్రభుత్వ మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని మరియు సన్న ధాన్యానికి 500/-బోనస్ కూడా వర్తిస్తుందని రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ఎం ఎస్ పి ధర పొందగలరని కోరడమైనది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ,ఏఈఓ లు వినేకర్ ,హబీద్ ఉస్సేన్, అశోక్ , సంధ్య మేడం ,వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్ . డైరెక్టర్లు పాల్వాయి రాము, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, మొరాల మోహన్ రెడ్డి, బైరి జనార్దన్ రెడ్డి , గుజ్జుల మాధవ రెడ్డి , పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ ,దర్గారి తిరుపతి, దామెర రవీందర్ ,సీఈఓ రాజు సెంటర్ ఇంచార్జులు, సంఘ సిబ్బంది మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఏర్పాటు

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పూణెం ప్రశాంత్, కోరెం మొగిలి**



**మంగపేట నవంబర్ 17(జనంసాక్షి) :** ఆదివాసి హక్కుల పోరాట సమితి నూతన కమిటీని సోమవారం ఆదివాసీ సంఘాల నాయకులు ఏ. ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్, తుడుందెబ్బ జిల్లా అడ్వైజర్ నల్లబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి మండలశాఖ అధ్యక్షుడిగా పూణెం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కోరెం మొగిలి, ఉపాధ్యక్షులు యాలం శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ తోలెం రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు ఇట్టి సారయ్య లను ఆదివాసి సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై టివిఆర్ సూరి ని కలిశారు. కార్యక్రమంలో గుమ్మడి సారయ్య, తోలం రమేష్, కొమరం మనోజ్, బోదెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళలో కార్తీక సోమవారం సందర్భంగా గోమాతలకు పూజలు



**గణపురం, నవంబర్ 17( జనం సాక్షి ):** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసాల్లో గోపూజ చేయడం ఆలయంలో ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గోమాతను ప్రత్యేకంగా నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణపేశ్వరునికి అభిషేక కార్యక్రమాలు కొనసాగాయి. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీప దానాలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మగ్గం శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు

- **మహబూబాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ కె నాగవాణి**



**తొర్రూరు నవంబర్ 17 జనం సాక్షి ):** తొర్రూరు మండల కేంద్రంలో సోమవారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో, శ్రీ వాణి ఎడ్యుకేషనల్ సొసైటీ తొర్రూర్ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ, మడిపల్లి గ్రామం నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి డాక్టర్ కె.నాగవాణి మాట్లాడుతూ సమాజంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి చదువు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ఇటువంటి నైపుణ్య శిక్షణలు పొందడం ద్వారా అనేక రకాలుగా ఉపాధి మార్గాలు లభిస్తాయని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించడం మరియు మహిళా సాధికారత సాధించవచ్చు అని తెలిపారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ హాజరై మాట్లాడుతూ సంస్థ బాల్య వివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిర్మలన, బాలులపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణ కొరకు పనిచేస్తుందని ఈ క్రమంలో మహిళా సాధికారత సాధించడానికి ఇటువంటి శిక్షణలు ఇవ్వడం అనేది సంస్థ యొక్క ప్రాథమిక ఉద్దేశమని తెలిపారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్ ట్రైనర్లు ప్రమీల, శిరీష, సమరం మరియు మడిపల్లి పంచాయతీ కార్యదర్శి జి శోభ తదితరులతో పాటు ఎంపిక చేయబడిన నిరుపేద మహిళలు హాజరైనారు.

# చెన్నారావుపేట గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు..





**చెన్నారావుపేట, నవంబర్ 17(జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ప్రొసీడింగ్ కాపీ రావడం జరిగిందన్నారు. గుడి ప్రాంగణ స్థలంలోనే కమిటీ హాల్ నిర్మాణము చేయడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది నాయకులకు అవగాహన లేక వృద్ధుల సంక్షేమ సంఘం భవనం నిర్మిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పుడు సంకేతాలు ఇస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించాలని కోరారు. గ్రామంలో జరిగే అభి వృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదని వారు అన్నారు.

# అష్ట నామాల శివ గిరి శివాలయంలో ఘనంగా లింగాభిషేకం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 17 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులోని ఓం శ్రీఓం బండలగట్టు అష్టనామాల శివగిరిశివాలయం లో పంచ భూతల భూగర్భలింగాలకు కార్తీక మాసం చివరి సోమవారం రోజున పంచామృతంలతో అతి వైభవంగా లింగాభిషేకం చేయడం జరిగింది. ఆలయ దాత,శాశ్వత పూజారి వేల్పుల గట్టయ్య స్వామి ఆధ్వ ర్యంలో లింగాభిషేఖంతోపాటు ప్రత్యేక పూజలు ఘనం గా నిర్వహించారు. భక్తులు ఆవు నేతితో తయారు చేసిన వత్తులు నూనె, కొబ్బరి కాయలు, 360 వత్తులు 1008 వత్తులు వెలిగించారు. ఓం శ్రీ ఓం బండల గట్టు అష్ట నామాల శివ గిరి ప్రదక్షిణ చేసే శిఖరం మీద శివా లయంలో కార్తీక మాసం చివరి సోమ వారం రోజున స్వామి వారు హారతి ఇచ్చి తిరు ఓం నమః శివాయ దీపం వెలిగించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని కోరిన కోరికలు తీర్చమని భగవంతుని వేడుకని మొక్కులు చెల్లించారు.

# ఆర్ఎంపి, పిఎంపిలపై దాడులు చేయడం సరికాదు

**ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హన్మంతు**



**తొర్రూరు నవంబర్ 17 ( జనం సాక్షి) :** ఆర్.ఎం.పి, పిఎంపి ల ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లపై దాడులు చేయించడం సరికాదని తక్షణమే ఆర్ఎంపి పిఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హన్మంతు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులే గ్రామాలకు పట్టుకొమ్మలని.. గ్రామీణ వైద్యులు లేని గ్రామాలు ఆరోగ్యవంతమైన గ్రామాలు ఉండవని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్ఎంపీ, పీఎంపిలపై టిజిఎంసి, ఐఎంఏ దాడులను అరికట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్న గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు ఆపివేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, తొర్రూరు మండల కోశాధికారి గద్దల వెంకటేష్, తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఏడిఈగా దాసరి శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరణ



**చిట్యాల, నవంబర్ 17( జనం సాక్షి):** ఇంచార్జ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్గా దాసరి శ్రీనివాస్ సోమవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో 1993 డిసెంబర్లో మండల కేంద్రంలో జూనియర్ లైన్మెన్ గా పదవి బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం వివిధ శాఖలలో పనిచేసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏఈగా బాధ్యతలు చేపట్టగా చిట్యాల సబ్ స్టేషన్ కు ప్రమోషన్ పై ఏడిఈ గా అవకాశం లభించిందని అన్నారు. కాగా టేకుమట్ల ఏఈ ప్రమోద్, చిట్యాల,టేకుమట్ల మొగుళ్లపల్లి సబ్ ఇంజనీరింగ్ లు సుమంత్, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు సిబ్బంది బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.